# VPA Chairperson visits IMU & CEMS on 08/06/2023

విశాలాంధ్ర

## ఐఎంయూ, సెమ్స్‌ను సందర్శించిన పోర్టు చైర్మన్



విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: సబ్బవరంలోని ఇండియన్ మారీటైం యూనివర్శిటీ (ఐఎంయూ) క్యాంపస్‌తో పాటు, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీ టైం అండ్ షిప్ బిల్డింగ్ (సీఈఎంఎస్)లను విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్ పర్సన్ డా ఎం.అంగముత్తు గురువారం సందర్శించారు. పోర్టు చైర్ పర్సన్ డా అంగముత్తు సెమ్స్, ఐఎంయూ ఫ్యాకల్టీ, విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని సంస్థలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఐఎంయూ, సెమ్స్ మేనేజ్‌మెంట్‌లకు చైర్ పర్సన్ డా అంగముత్తు పలు సూచనలు చేశారు. ఐఎంయూ, సెమ్స్ సిలబస్‌ను అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోలార్ పవర్ లో ఎంఓయూలు కుదుర్చుకోవాలని , పోర్ట్ మేనేజ్ మెంట్ సాఫ్ట్ వేర్ ను రూపొందించాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని, పోర్టు, డీసీఐలో ఉన్న ఇంటర్న్ షిప్ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వీటి వలన సంస్థ అభివృద్ధితో పాటు దేశం పురోభివృద్ధి చెందుతుందని పోర్టు చైర్మన్ వెల్లడించారు. ఐఎంయూలో విద్యార్థులు ఉండేందుకు హాస్టల్ సౌకర్యాలను మెరుగు పరచాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అవసరమైన బుక్స్, జర్నల్స్‌తో కూడిన లైబ్రరీ ఏర్పాటుకు వీపీఏ సహకరిస్తుందని డిజిటల్ సౌకర్యాన్ని కల్పిం స్తుందని ఈ సందర్భంగా చైర్ పర్సన్ హామీ ఇచ్చారు.

THE HANS INDIA



Visakhapatnam Port Authority Chairperson M Angamuthu during his visit to IMU and CEMS on Thursday

# VPA Chairperson visits IMU, CEMS

- He gives few recommendations for the institutes' improvement by duly utilising the existing resources
- Proposes to establish a library with relevant literature of books and journals with digital facility provision

HANS NEWS SERVICE
VISAKHAPATNAM

VISAKHAPATNAM Port Authority Chairperson M Angamuthu suggested the Centre of Excellence in Maritime and Shipbuilding (CEMS) management to examine the feasibility of integrating the Indian Maritime University (IMU) and CEMS curriculum for increasing the scope of student knowledge enrichment.

Visiting the IMU campus at Sabbavaram and CEMS on Thursday, he interacted with the faculty as well as students of the IMU and CEMS. Based on the observations made, the Chairperson gave a few recommendations for the institutes' improvement by duly utilising the existing resources.

Further, the Chairperson advised the IMU to enter into MoU for exploring solar power commissioning, preparation of port management software, undertaking extensive plantation drive, etc.,

He exhorted the students to avail internship facilities at VPA and Dredging Corporation of India Limited, which would eventually sum up to the overall growth of the institutions.

Angamuthu suggested the IMU management take care of the hostel facilities for the students. Also, he proposed to establish a library with relevant literature of books and journals with digital facility provision.